# వరంగల్ వాయిస్
Evening Daily

సంపుటి : 04 | సంచిక : 106
పేజీలు : 08 | వెల: రూ.5/-
బుధవారం
జనవరి 15, 2025
www.epaper.warangalvoice.net | www.warangalvoice.net




8లో..

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

- 16 నుంచి 20 వరకు క్షేత్ర స్థాయి పరిశీలన
- 21 నుంచి 25 వరకు గ్రామ, వార్డు సభలు
- సందేహాల నివృత్తికి టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 3424
- ప్రకటించిన కలెక్టర్ సత్య శారద



2లో..

## లబ్ధిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియ

- బృందాలు, అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా లబ్ధిదారుల ఎంపిక పూర్తిచేయాలి
- మేయర్ గుండు సుధారాణి
- అధికారులు, కమిషనర్ తో కలిసి సమీక్ష



8లో..

## ఎస్సీ వర్గీకరణకు బీసీ బిడ్డ మద్దతు

సామాజిక నాయకుడు, ప్రముఖ వ్యాపారవేత్త
ఆడెపు రవీందర్




## లక్ష పసుపు కొమ్ములతో ప్రత్యేక పూజలు

8లో..

నగరంలోని 29వ డివిజన్ రామన్నపేటలోని సుశీల్ గార్డెన్ సమీపంలో బుధవారం సామూహికంగా లాలీ గౌరమ్మ నోము, లక్ష పసుపు కొమ్ముల నోము, శ్రీకృష్ణ తులాభారం నోములను అంగరంగ వైభవంగా నిర్వహించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా వనమాల సంధ్యారాణి, అనంతుల శ్రీలత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సరిత, రాధా, రమాదేవి, ఉమా, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.
– వరంగల్ వాయిస్, కాశిబుగ్గ

వివరాలు2లో..

# నిర్ణయం ఖరారైందా..?




- రిటైర్ మెంట్ వయస్సు పెంపుపై ఆందోళన
- 63 సంవత్సరాలకు పెంచుతున్నట్లు ప్రచారం
- ఆర్థిక ఇబ్బందులు అధిగమించేందుకు ఇదొక్కటే మార్గమా
- తీవ్ర స్థాయిలో వ్యతిరేకిస్తున్న నిరుద్యోగులు
- జాబ్ క్యాలెండర్ చెత్తబుట్టలోకేనా..!

ప్రభుత్వం ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 63 సంవత్సరాలకు పెంచుతున్నట్లు జరుగుతున్న ప్రచారంతో నిరుద్యోగుల్లో మళ్లీ ఆందోళన నెలకొంటోంది. నీళ్లు, నిధులు, నియామకాలే లక్ష్యంగా తెచ్చుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో గత పాలకులు పది సంవత్సరాలపాటు నిరుద్యోగుల నోట్లో మట్టి కొట్టారు. దీంతో ఆ ప్రభుత్వంపై యువతకు తీవ్ర వ్యతిరేకత వచ్చింది. ఇదే సమయంలో నిరుద్యోగులకు ఉద్యోగకల్పనే లక్ష్యం అంటూ ప్రజల ముందుకు వచ్చిన కాంగ్రెస్ పార్టీకి జనం పట్టారు. ఎన్నికలకు ముందు ప్రకటించినట్లుగానే రాష్ట్ర ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ ను సైతం విడుదల చేసింది. అనుకున్నట్టుగానే కొద్దిపాటి ఉద్యోగాలను భర్తీ చేయడంతో నిరుద్యోగుల్లో ఆశలు చిగురించాయి. ఇక చదువుకున్న యువకుల జీవితాల్లో వెలుగులు నిండుతున్నాయంటూ సంబురపడుతున్న వేళ రిటైర్ మెంట్ వయస్సును 63 సంవత్సరాలకు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందంటూ జరుగుతున్న ప్రచారం ఆశనిపాతంగా మారుతోంది. అదే జరిగితే యువతనుంచి పాలకులకు ప్రతిఘటన తప్పదంటున్నారు.
- వరంగల్ వాయిస్, వరంగల్ ప్రతినిధి

# నిర్ణయం ఖరారైందా..?

- రిటైర్ మెంట్ వయస్సు పెంపుపై ఆందోళన
- 63 సంవత్సరాలకు పెంచుతున్నట్లు ప్రచారం
- ఆర్థిక ఇబ్బందులు అధిగమించేందుకు ఇదొక్కటే మార్గమా
- తీవ్ర స్థాయిలో వ్యతిరేకిస్తున్న నిరుద్యోగులు
- జాబ్ క్యాలెండర్ చెత్తబుట్టలోకేనా..!






**వరంగల్ వాయిస్, వరంగల్ ప్రతినిధి :** ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ మయస్సును 63 సంవత్సరాలకు పెంచుతున్నట్లుగా జోరుగా ప్రచారం సాగుతోంది. ఈ మేరకు నిర్ణయం ఖరారైనట్లు వార్తలు గుప్పుమంటున్నాయ్. ఇందుకు సంబంధించిన ఫైలు ముఖ్యమంత్రికి చేరుకుందని రేపో..మాపో దీనిపై సంతకం చేయవచ్చంటూ పుకార్లు శికార్లు చేస్తున్నాయి. రిటైర్ మెంట్ వయసు పెంపు ఆలోచన వెనుక ఆర్థిక ఇబ్బందుల కోణమే ఉన్నట్లు తెలుస్తోంది. అయితే దీనిపై రాష్ట్ర ప్రభుత్వంనుంచి అధికారిక ప్రకటన రాకపోయినా నిరుద్యోగ యువతలో మాత్రం ఒక విధమైన ఆందోళన నెలకొంది. అయితే గత కొద్ది రోజులుగా రిటైర్ మెంట్ వయస్సు పెంపుపై రాష్ట్ర వ్యాప్తంగా ఉహాగానాలు వస్తున్నా ప్రభుత్వం వీటిని ఖండించకపోవడం గమనార్హం.

### గతంలో 61 సంవత్సరాలు..

ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును గత ప్రభుత్వం 58 నుంచి 61 సంవత్సరాలకు పెంచింది. ఈ నిర్ణయంతో రాష్ట్రం అన్ని వర్గాల్లో అప్పటి ప్రభుత్వంపై వ్యతిరేకత వచ్చింది. నిరుద్యోగులతోపాటు ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్నవారు సైతం ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పు బట్టారు. అయినా ఏమాత్రం పట్టించుకోకుండా కేసీఆర్ తన నిర్ణయాన్ని అమలు చేయడంతో ఆ ప్రభుత్వం కూలిపోయింది. పది సంవత్సరాలపాటు ప్రభుత్వం కొలువుల కోసం లక్షలాది మంది నిరుద్యోగులు కుటుంబ సభ్యులకు దూరంగా ఉండి కోచింగ్ లు తీసుకున్నా ఎలాంటి ప్రయోజనం చేకూరలేదు. నిరుద్యోగులను ఊరిస్తూ ప్రకటనలు జారీ చేయడం తర్వాత వాటిపై కోర్టుల్లో కేసులు వేయడం..వాటి పరిష్కారానికి సంవత్సరాలు గడవడంతో ఏజ్ బార్ అయిన సంఘటనలు ఉన్నాయి. ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల కాకపోవడంతో పలువురు నిరుద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడిన సంఘటనలున్నాయి.

### అదే తప్పు..

రిటైర్ మెంట్ వయస్సును పెంచుతూ గత ప్రభుత్వం చేసిన తప్పునే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ మరోసారి అమలు చేసేందుకు సిద్ధమవుతోందన్న ప్రచారం సాగుతోంది. అయితే ఇలాంటి నిర్ణయాలు



శ్రేయస్కరం కాదని, దీని వల్ల ప్రభుత్వంతోపాటు పార్టీకి తీరని నష్టం వాటిల్లుతుందంటూ నిరుద్యోగులతోపాటు ప్రభుత్వ ఉద్యోగులనుంచి కూడా వ్యతిరేకత వస్తోంది. అర్థిక పరిపుష్టికి రిటైర్ మెంట్ వయస్సు పెంచడమొక్కటే పరిష్కారమా అంటూ ప్రశ్నిస్తున్నారు. లక్షలాదిమంది నిరుద్యోగ యువకులు ఉద్యోగ ప్రకటనలకోసం ఎదురు చూస్తున్న సమయంలో ఇలాంటి వార్తలు రావడం వారిని మరింత ఆందోళనకు గురి చేస్తోంది.

### 58కి తగ్గించాలి..

బీఆర్ ఎస్ పాలనలో ప్రభుత్వ ఖజానా ఖాళీ కావడంతో ఉద్యోగ విరమణ పొందిన వారికి చెల్లించాల్సిన బకాయిలనుంచి తప్పుకోవడానికే గత పాలకులు రిటైర్ మెంట్ వయస్సును 58నుంచి 61 సంవత్సాలకు పెంచినట్లుగా ప్రచారం సాగింది. అదే ఫార్ములాను నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫాలో అవుతున్నట్లు నిరుద్యోగులు ఆరోపిస్తున్నారు. రిటైర్ మెంట్ వయస్సును 63కు పెంచితే ప్రభుత్వంపై తిరుగుబాటు తప్పదని హెచ్చరిస్తున్నారు. గతంలో మాదిరిగానే రిటైర్ మెంట్ వయస్సును 58కి తగ్గించి వీలైనంత ఎక్కువ మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును పెంచుకుంటూ పోతో రానున్న కాలంలో ప్రభుత్వ కార్యాలయాల్లో వృద్ధ ఉద్యోగులు మాత్రమే ఉంటారని, దీని ద్వారా ప్రభుత్వ లక్ష్యం నీరుగానే ప్రమాదం ఉందంటున్నారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరే మార్గాలు సన్నగిల్లు ప్రభుత్వాలే కూలిపోయే అవకాశం ఏర్పడుతుందని హెచ్చిస్తున్నారు.

# లబ్ధిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియ



- బృందాలు, అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా లబ్ధిదారుల ఎంపిక పూర్తిచేయాలి
- మేయర్ గుండు సుధారాణి
- అధికారులు, కమిషనర్ తో కలిసి సమీక్ష

**వరంగల్ వాయిస్, వరంగల్ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పథకాలు పారదర్శకంగా అర్హులకు అందెలా అధికారులు, సిబ్బంది అంకితభావంతో పని చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి ఆదేశించారు. బుధవారం జీడబ్ల్యూఎంసీ ప్రధాన కార్యాలయంలో కమిషనర్ అశ్విని తానాజీ వాఖేడేతో కలసి వార్డు ప్రత్యేక అధికారులు, ఇతర సంబంధిత అధికారులతో జనవరి 26 నుంచి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న సంక్షేమ పథకాల విధివిధానాలు, ప్రభుత్వ మార్గదర్శకాలపై మేయర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల వంటి కీలకమైన నాలుగు సంక్షేమ పథకాల అమలును జనవరి 26న ప్రారంభించనున్న నేపథ్యంలో జీడబ్ల్యూఎంసీ వ్యాప్తంగా నోడల్ అధికారుల పర్యవేక్షణలో నియమించిన వార్డు ప్రత్యేక అధికారులు, బృందాలు సానుకూల దృక్పథంతో, నిబద్ధతతో పనిచేయాలని పేర్కొన్నారు. వార్డు సభలను పక్కాగా నిర్వహించాలన్నారు.

### నిరంతర ప్రక్రియ..

లబ్ధిదారుల ఎంపిక అనేది నిరంతర ప్రక్రియ అని మేయర్ గుండు సుధారాణి వెల్లడించారు. ప్రజాపాలనలో అర్హులనుంచి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందన్నారు. సందేహాల నివృత్తికి బల్దియా ప్రధాన కార్యాలయంలో కంట్రోల్ రూమ్, టోల్ ఫ్రీ నంబర్ 1800 425 1980, మొబైల్ నెం. 9701999645 ఏర్పాటు చేసినట్లు మేయర్ తెలిపారు. జీడబ్ల్యూఎంసీ కమిషనర్, ఇందిరమ్మ ఇండ్ల పథక నోడల్ అధికారి డాక్టర్ అశ్వినీ తానాజీ వాఖేడే మాట్లాడుతూ ఆయా పథకాల క్షేత్ర స్థాయిలో సర్వే, పరిశీలన కొరకు నియమించిన బృందాలు అత్యంత పారదర్శకంగా జవాబుదారీగా నిర్వహించాలన్నారు. బల్దియా వ్యాప్తంగా నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్ల సర్వే గురువారం సాయంత్రంలోగా పూర్తి కావాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ జోనా, వరంగల్ ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, ప్రత్యేక అధికారులు పుష్పలత, ఉప కమిషనర్ కృష్ణారెడ్డి, పన్నుల అధికారి శ్రీనివాస్, తహసీల్దార్ నాగేశ్వర రావు, సర్వే బృందాలు, తదితరులు పాల్గొన్నారు.



# ఇరుకు రోడ్డులో.. అపార్ట్ మెంట్

- గేటు పెట్టకుండా ఎస్డీడీ కాలనీ కమిటీ అడ్డగింత
- గ్రేటర్ లో ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులంటూ ఆగ్రహం

**వరంగల్ వాయిస్, వడ్డెపల్లి :** వడ్డేపల్లి పరిసర ప్రాంతాల్లోని శ్యామల దుర్గా దాస్ (ఎస్డీడీ) కాలనీలో హరిహర పూర్ణోదయం అసోసియేషన్ వారు నిర్మిస్తున్న అపార్ట్మెంట్ తో స్థానికంగా సమస్యలు వచ్చే అవకాశం ఉందని ఆరోపిస్తూ ఎస్డీడీ కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు డాక్టర్ నల్లాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం అపార్ట్ మెంట్ ప్రధాన గేటు ఎదుట ధర్నా, నిరసన తెలిపారు. కాలనీలోని ఇరుకు గల్లీలో భారీ అపార్ట్మెంట్ నిర్మాణం చేపట్టడమే కాకుండా ప్రధాన గేటు ఏర్పాటు చేయడంతోపాటు గ్రౌండ్ వాటర్, డ్రైనేజీ వాటర్ వల్ల కలిగే పర్యవసనాలు, ఇతర విషయాలపై గందరగోళ పరిస్థితి నెలకొందన్నారు. ఈ విషయమై గ్రేటర్ వరంగల్ కమిషనర్ కు పలుమార్లు వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ పట్టించుకోలేదని ఆరోపించారు. వాల్టా చట్టానికి విరుద్ధంగా నిర్మితమవుతున్న హరిహర పూర్ణోదయ అపార్ట్ మెంట్ ప్రధాన ద్వారాన్ని చిన్న రోడ్డుకు ఇవ్వడం ద్వారా రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందన్నారు. చిన్న ఇండ్లక సమీపాన అపార్ట్మెంట్ నిర్మించవద్దని కమిషనర్ ను వేడుకున్నా స్పందించలేదన్నారు. అపార్ట్మెంట్ కు రోడ్డు ఫేస్ 30 ఫీట్లు మాత్రమే ఉందని దీని ద్వారా 135 కుటుంబాల సంబంధించిన వెహికల్స్ రాకపోకలతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో ఎస్డీడీ కాలనీ అభివృద్ధి కమిటీ గౌరవ అధ్యక్షులు పొన్నోజు వీర బ్రహ్మచారి, ప్రధాన కార్యదర్శి బొద్దిరెడ్డి శ్రీరామ్ రెడ్డి, ఉపాధ్యక్షులు తంగళ్ళపల్లి శంకరాచారి, సంయుక్త కార్యదర్శి రొయ్యల సత్యం, కోశాధికారి గూడూరు రవీందర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు కటకం శివప్రసాద్, నల్లా ప్రసాద్, రాంపల్లి రాజాప్రభు, చెన్నూరు బాపురావు, కాలనీవాసులు రాసుధారెడ్డి, ఎస్.సుధాకర్, సంపెల్లి నరసింహరావు, ఎ.రమేష్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులకు ప్రభుత్వ పథకాలు అందాలి

## ➲ కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్




**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లాలోని ప్రత్యేక అధికారులు ఎంపీడీవోలు, తహసీల్దార్లు, ఎంపీఓలు, మున్సిపల్ కమిషనర్స్, సంబంధిత అధికారులతో ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలు ★ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా,తదితర అంశాలపై అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో రెవెన్యూ కే. వీర బ్రహ్మాచారిలతో కలిసి ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా సంక్షేమ అభివృద్ధి పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరవేయడానికి జిల్లా యంత్రాంగం, మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దారులు, మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతీ



విస్తరణ అధికారులు, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి పథకం అందే విధంగా కృషి చేస్తూ విధులు నిర్వహించాలని సూచించారు. అందుకు పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా వచ్చిన ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులను ఇప్పటికే క్షేత్రస్థాయిలో ప్రత్యేక బృందాల చేత సర్వే నిర్వహించడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నూతన రేషన్ కార్డుల మంజూరు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలని అందుకోసం ప్రత్యేకంగా అన్ని విభాగాలతో కలిపి ఒక బృందంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్, తొర్రూరు రెవెన్యూ డివిజనల్ అధికారులు గణేష్, కృష్ణవేణి, డీసీఓ వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈవో పురుషోత్తం, డీఆర్డీఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, సీపీఓ సుబ్బారావు, బీసీ సంక్షేమ శాఖ అధికారి నరసింహస్వామి, డీఏవో విజయనిర్మల, డీవీహెచ్ఓ డాక్టర్ కిరణ్ కుమార్, డీపీఓ హరిప్రసాద్, గ్రౌండ్ వాటర్ డీడీ సురేష్, డీహెచ్ఓ మరియన్న, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మత్స్య పారిశ్రామిక సహకార సంఘం చైర్మన్ గా భిక్షపతి



**వరంగల్ వాయిస్, ఆత్మకూర్ :** మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఆత్మకూర్ చైర్మన్ గా మండల కేంద్రానికి చెందిన గుండెబోయిన భిక్షపతి ఎన్నికయ్యారు. ఈ మేరకు మత్స్య పారిశ్రామిక సహకార సంఘం హనుమకొండ జిల్లా అధికారి నాగరాణి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. పారిశ్రామిక సహకార సంఘం పాలకవర్గాన్ని ప్రకటించగా ఉపాధ్యక్షులుగా బయ్య శ్రీనివాస్, కార్యదర్శిగా కుక్కల రఘుపతి, డైరెక్టర్లుగా గుండెబోయిన శ్యామ్. గుండెబోయిన కుమార్, భయ్యా కుమారస్వామి, భయ్యా కుమారస్వామి (నెంబర్ రాజు) భయ్యా నరేష్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ భిక్షపతి మాట్లాడుతూ ఆత్మకూర్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. ముదిరాజులు ఆర్థికంగా, సామాజికంగా ,రాజకీయంగా ఎదిగేందుకు కృషి చేస్తానని తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన ముదిరాజ్ సంఘం నేతలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జి శివరాజు పాల్గొన్నారు.

# వైభవంగా ఆలేటి ఎల్లమ్మ జాతర



**వరంగల్ వాయిస్, పాలకుర్తి :** మండలంలోని బొమ్మెర గ్రామంలో ప్రతి ఏటా సంక్రాంతి రోజు ఆలేటి ఎల్లమ్మ జాతర నిర్వహిస్తారు. బుధవారం కోరికలు తీర్చే కొంగు బంగారు తల్లి ఎల్లమ్మ తల్లికి మెరుగు తిరుమలేష్ బృందం తల్లికి బోనం సమర్పించారు. ప్రతి ఏటా ఎల్లమ్మ జాతర రావడం జరుగుతుందని కోర్కెలు తీర్చే తల్లి ఎల్లమ్మ తల్లి అని అన్నారు.ఈ ప్రాంత ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలుతో ఉండాలని తల్లికి బోనం సమర్పించినట్లు ఆయన తెలిపారు. మల్లంపల్లి గ్రామానికి చెందిన తిరుమలేష్ జోగిగా కొన్ని సంవత్సరాల నుంచి ఉంటూ తల్లికి సేవలు చేస్తున్నారు.

# జగ్జీత్ సింగ్ దీక్షను కేంద్రం విరమింప చేయాలి

## తాటిపాముల వెంకట్రాములు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** కేంద్ర ప్రభుత్వం తక్షణమే రైతుల డిమాండ్స్ ను పరిష్కరించాలని ఖన్నౌరిలో 51 రోజులుగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న రైతు నాయకుడు జగ్జీత్ సింగ్ ధల్లేవాలా దీక్షను విరమింపజేయాలని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు డిమాండ్ చేశారు. రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని, స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేయాలని, గత సుదీర్ఘ ఆందోళన సందర్భంగా ప్రధాని మోడీ ఇచ్చిన హామీలను అమలు జరపాలని, వ్యవసాయ రంగ పరిరక్షణకు చర్యలు చేపట్టాలని తదితర డిమాండ్ల సాధనకై చేస్తున్న ఆమరణ నిరాహార దీక్షతో జగ్జీత్ సింగ్ ఆరోగ్యం పూర్తిగా క్షీణించిన మోడీ ప్రభుత్వం స్పందించకపోవడం అత్యంత దుర్మార్గమన్నారు. ఆయన ప్రాణానికి ఎలాంటి ముప్పు వాటిల్లిన అందుకు కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.

# మృతుడి కుటుంబానికి పరామర్శ



**వరంగల్ వాయిస్, తొర్రూరు:** మండలంలోని వెలికట్ట గ్రామానికి చెందిన కరుడుగట్టిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చామకూర సోమయ్య మరణించాడు. కాగా ఆయన మృత దేహానికి పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు, తొర్రూరు మాజీ సర్పంచ్ పెదగానీ సోమయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఓదార్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు గ్రామ పార్టీ అధ్యక్షులు దేవేందర్ రాజు, బీసీ సెల్ మండల అధ్యక్షుడు దీకొండ శ్రీనివాస్, వెన్నం సోమిరెడ్డి, జలగం వెంకన్న, బందు వెంకన్న, మాలోత్ వెంకన్న, వెన్నం శంకర్, కొమ్ము మల్లేష్, చామకూరు వెంకన్న తదితరులు నివాళులర్పించారు.

# శ్రీపాద స్మారక క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



**వరంగల్ వాయిస్, మహాదేవపూర్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు లేతకారి రమ్య రాజబాబు ఆధ్వర్యంలో నిర్వహించే శ్రీపాద స్మారక క్రికెట్ టోర్నమెంట్ ను ముఖ్య అతిథిగా కాళేశ్వరం ఎస్సై చక్రపాణి హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి మెంగని అశోక్, మాజీ ఎంపీటీసీ రేవెల్లి మమత, మండల ప్రధాన కార్యదర్శి పవన్ శర్మ, సీనియర్ నాయకులు గంధసిరి సత్యనారాయణ మధుసూదన్, శనిగరం శ్రీనివాస్ రెడ్డి, సంపత్, కంకునాల బాపు, వలీ హైదర్, యూత్ నాయకులు షకిల్, అరుణ్, బాబా సంతోష్, ఫరీద్, కాంగ్రెస్ నాయకులుపాల్గొన్నారు.

# పేదలకు దుప్పట్ల పంపిణీ



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** కాఫీ బోర్డ్ ఆఫ్ ఇండియా మినిస్ట్రీ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ రిటైర్డ్ ఉద్యోగి, అభ్యుదయ వాది విస్సంపల్లి వెంకటయ్య నాలుగో వర్ధంతి సందర్భంగా వారి కుమారులు బ్లూ ఫౌండేషన్ వ్యవస్థాపకులు క్రాంతి కిరణ్, క్రాంతి కిషోర్ లు కొమ్ముగూడెం గ్రామంలో 40 కుటుంబాల పేదలు, వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాల కొమ్ముగూడెం ఆవరణలో ఆ పాఠశాల ఉపాధ్యాయుడు సోమ రవి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో క్రాంతి కిషోర్ మాట్లాడుతూ ఆదివాసీ, గిరిజన, వెనుకబడిన ప్రాంతాల్లో ప్రజల కనీస అవసరాలను తీర్చడానికి సాధ్యమైన మేరకు బ్లూ ఫౌండేషన్ చేస్తున్న కృషికి కొనసాగింపుగానే ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంస్థ సభ్యులు చుక్కల మధు, అవారి అనిల్, చుంచు శ్రీశైలం, చందు పాల్గొన్నారు.

# కుక్కలు పట్టుకున్న మున్సిపల్ సిబ్బంది




**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** వరంగల్ నగరంలోని 40వ డివిజన్ లో కుక్కలు విపరీతంగా ఉన్నాయని ప్రజలు ఫిర్యాదు చేయడంతో డివిజన్ లోని అన్ని ప్రాంతాల్లో మున్సిపల్ సిబ్బంది తిరిగి వేటాడి 12 కుక్కలను పట్టుకెళ్లినట్లు కార్పొరేటర్ మరుపల్ల రవి తెలిపారు. కుక్కలు విపరీతంగా ఉండి ప్రజలపై దాడి చేయడంతో అనేకమంది ఆసుపత్రి పాలవుతున్నారన్నారు. పిల్లలు పెద్దలు ఒంటరిగా వెళ్లలేని పరిస్థితులు నెల గొన్నాయని,ఈ విషయాన్ని మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకు వస్తానని కార్పొరేటర్ మరుపల్ల రవి ప్రజలకు వివరించారు. తమ పిల్లలను ఒంటరిగా వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని రవి కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోల రాజు, మరుపల్ల గౌతమ్, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

# శ్రీ సీతారామచంద్ర స్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే చల్లా



**వరంగల్ వాయిస్, శాయంపేట :** మకర సంక్రాంతి సందర్భంగా శాయంపేట మండలం ప్రగతిసింగారం గ్రామంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వార్లను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆ భగవంతుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరారు.

## వైభవంగా గౌరీ దేవి పూజలు



**వరంగల్ వాయిస్, పరకాల :** పట్టణంలోని స్వర్ణ గార్డెన్ లో ఆర్యవైశ్య మహిళాల ఆధ్వర్యంలో గౌరీ దేవి పూజను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్య భగవానుడు దక్షిణాయనం నుండి ఉత్తరాయణ పుణ్యకాలంలోకి సంక్రమించిన సందర్భంలో సంక్రాంతి పండగ జరుపుకుంటారని తెలిపారు. మహిళలు గౌరీ దేవిని పెట్టుకొని సామూహికంగా గాజుల బండి, పూల బండి, పండ్ల బండి, కూరగాయల బండ్లలో నోముకోవడం జరుగుతుందని తెలియజేశారు. ఆ అమ్మవారి దయతో అందరికి శుభం కలగాలని, భోగ భాగ్యాలు కలిగి, దేశం, రాష్ట్రం సుభిక్షంగా ఉండి పాడి పంటలు కలగాలని కోరుకుంటూ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గందె శిరీష, సాయి లత, స్వాతి, కీర్తి, శాంతి, స్వప్న, లిఖిత, రజిని, అర్చన, స్వప్న కుమారి, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటా ముగ్గుల పోటీలు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** నగరంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని 42 డివిజన్ రంగశాయిపేటలో కాకతీయ సేవా సమితి వారి ఆధ్వర్యంలో ఇంటింటా ముగ్గుల పోటీలను నిర్వహించారు. దీనికి స్థానికుల నుంచి విశేష స్పందన లభించింది. తమ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పోటీలను నిర్వహించామని కాకతీయ సేవా సమితి అధ్యక్షుడు మండల నరసింహా రాములు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల హేమంత్ కుమార్ అందే సునీల్ కుమార్ న్యాయ నిర్ణేతలుగా జక్కం దామోదర్, ఏలుగు రవి కుమార్, కోల రాము, బొలిశెట్టి కమలాకర్ చెక్క కళ్యాణ్ వ్యవహరించారు. కాకతీయ సేవా సమితి అధ్యక్షుడు మండల నరసింహా రాములు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో మహిళలు సంక్రాంతి పండుగను ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. ముప్పేళ్లుగా ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలకు సేవాసమితి కమిటీ అభినందనలు తెలిపారు. చుక్కల విభాగంలో విజేతలు ప్రథమ కొత్త బాయి సులోచన, ద్వితీయ బత్తిని సంధ్యారాణి, తృతీయ పోశాల మాధవి, డిజైన్ విభాగంలో ప్రథమ పెంచాలా నిర్మయి, ద్వితీయ పెద్ది లావణ్య, తృతీయ కటకం సునంద, కన్సోలేషన్స్ బహుమతులు మండల హర్షిన, బైరి రమ్యశ్రీ, కొంగోండి పవిత్ర, ఏరువ మాధురి, మోతే నిశాంక, తత్తరి హన్సిక, బండి మాధవి, అడుప బిందు, అడుప రమాదేవి, భక్తి అశ్విని, ముత్తినేని మానస, ఖడ్గం రాధిక, చిమ్మని మౌనిక, గెలుపొందారు. విజేతలకు కాకతీయ సేవా సమితి అధ్యక్షుడు మండల నరసింహా రాములుతోపాటు న్యాయ నిర్ణేతలు బహుమతులను అందించారు.

## మద్దెల చిన్న యాదగిరి స్మారక కబడ్డీ టోర్నమెంట్

### విజేతలకు బహుమతుల ప్రదానం



**వరంగల్ వాయిస్, రఘునాథపల్లి :** మండల గూడెం గ్రామంలో మద్దెల చిన్న యాదగిరి స్మారక కబడ్డీ టోర్నమెంట్ ను వారి కుమారుడు మద్దెల కరుణాకర్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్ లో ప్రథమ బహుమతిని ఆర్ఆర్ బంగ్లా, ద్వితీయ బహుమతిని మండల గూడెం, తృతీయ బహుమతిని వెల్ది జట్లు గెలుచుకున్నాయి. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు పుప్పాల వేణు కుమార్, పిట్టల రజినీకాంత్, పిట్టల నవీన్, గ్రామ పెద్దలు ఉత్తెపు సత్యనారాయణ, గాదె సిద్దేశ్వర్, గంధం సత్యనారాయణ, గాదె వెంకటేశ్వర్లు, గుజ్జుల వెంకటేశ్వర్లు, చింతల బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సంబురంగా సంక్రాంతి వేడుకలు

## నర్సక్కపల్లిలో ముగ్గుల పోటీలు

**వరంగల్ వాయిస్, నడికూడ :** మండలంలోని పలు గ్రామాలలో సంక్రాంతి వేడుకలు ఘనంగా జరిగాయి. సాంప్రదాయ బద్ధంగా ఇంటి ముందు ముగ్గులు, పిండి వంటలతో పిల్లలు, పెద్దలు ఉత్సాహంగా జరుపుకున్నారు. మండలంలోని నర్సక్కపల్లి గ్రామంలో మంగళవారం సంక్రాతి పండుగ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా డాక్టర్ రోహిత్, సూర సతీష్ లు పాల్గొన్నారు. మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన మహిళలకు





నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు బహుమతులు అందజేశారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి మహిళకు, మొదటి ఆరు విజేతలకు చీరలు, పార్టిసిపేషన్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు జుంక జువ్వ కుమారస్వామి, మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు గుర్రాల సాంబరెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఆవుల సుమన్, తిప్ప ర్తి తిరుపతి రెడ్డి, బుర్ర రజిత సురేందర్, సీనియర్ నాయకులు నాగుర్ల శ్రీనివాస్ రావు, బత్తిని రవి, తిప్పర్తి రాజేందర్ రెడ్డి, హనుమాన్ గుడి డైరెక్టర్ నిట్ట బాలరాజు, మహిళలు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న రంగవల్లులు

■ గాలిపటాలు ఎగురవేస్తూ చిన్నపిల్లల సందడి

**వరంగల్ వాయిస్, సిరిసిల్ల :** రాజన్న సిరిసిల్ల జిల్లా బీవై నగర్ ఏరియాలో సక్రాంతి పర్వదిన వేడుకలు మంగళవారం ప్రజలు సంబురంగా నిర్వహించుకున్నారు. పండుగను పురస్కరించుకొని వీధుల్లో ఇంటి ముందరా రంగుల హరివిల్లులు ఆవిష్కృతమయ్యాయి. మహిళలు ఇంటి ముందు కళ్లాపి చల్లి తీరొక్క ముగ్గులు వేసి కనువిందు చేశారు. పేడతో గొబ్బెమ్మ చేసి పసుపు –కుంకుమతో గొబ్బెమ్మకు తిలకం దిద్ది ముగ్గు మధ్యలో ఉంచారు. గొబ్బెమ్మ చుట్టూరా నవధాన్యాలు, గడ్డి పోచలు, చిక్కుడుకాయలు, రేగుపండ్లు, పూలు పెట్టి అలంకరించి శోభాయమానంగా అలంకరించారు. ఏరియాలో పోటాసాగిన ముగ్గుల పోటీల్లో శ్రీరాముల విజయ, ఇమ్మడోజు లత, రేవోజు సునీత, శ్రీరాముల సంహిత, రేవోజు లహరిప్రియ, శ్రీరాముల సంవేద, దివ్య, నందిని, పద్మ తదితరులు చూడచక్కని ముగ్గులతో ఆకట్టుకున్నారు. ఇళ్లల్లో పిండి వంటలు ఘుమఘుమలాడాయి. సంక్రాంతి వేడుకల్లో భాగంగా బన్నీ, శ్రీకర్, విరించి, నితిన్, సాయి



గాలిపటాలు ఎగురవేస్తూ సందడిగా గడిపారు. చుక్క, ముక్కతో ఎంజాయ్ చేశారు. ఆకాశంలో ఎగిరిన గాలి పటాలు హరివిల్లును తలపించగా, ఆకాశానికి ఎగబాకిన పతంగులను చూసి యువకులు, చిన్నారులు హుషారుగా కేరింతలు కొట్టారు. కొత్తగా పెళ్లి చేసి అత్తారింటికి సాగనంపిన కూతురు, అల్లుడిని ఇంటికి ఆహ్వానించి కొత్త బట్టలు అందజేసి, సాంప్రదాయ బద్ధంగా కట్నకానుకలు అందజేశారు. కూతుళ్లు అల్లుళ్లరాకతో ఇళ్లన్నీ కళకళలాడాయి. డూడూ బసవన్నలు కానరాలేదు.





# ఘనంగా సంక్రాంతి సంబరాలు



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, రాష్ట్ర బీసీ నేత శంతన్ రామరాజు సంక్రాంతి సంబురాలు నిర్వహించారు. వచ్చే సంక్రాంతి నాటికి ఎమ్మెల్యే మురళి నాయక్ కు మంత్రి పదవి రావాలని ఫొటోతో రాసి ఉన్న పతంగులను ఎగురవేశారు. అనంతరం తెలంగాణ ఉద్యమకారిణి చంద్రలేఖ రామరాజు, చిన్నారి సాయిసింధు ఎమ్మెల్యేకు సకినాలు, గారెలు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలంతా పాడిపంటలతో, సుఖసంతోషాలతో ఐకమత్యంతో సంక్రాంతి సంబరాలు జరుపుకోవాలన్నారు. శంతన్ రామరాజు మాట్లాడుతూ



రెండున్నర దశాబ్దాలుగా మానుకోట ప్రజలకు సేవాతత్వంతో కూడిన వైద్యసేవలు అందిస్తూ ఎంతోమంది ప్రాణాలు కాపాడిన మంచిమనిషి ఎమ్మెల్యే మురళీ నాయక్ అని కొనియాడారు. వృత్తిపట్ల అంకితభావం, సేవానిరతి కలిగిన మురళీ నాయక్ కు రాష్ట్ర మంత్రివర్గంలో చోటు కల్పిస్తే ఈ ప్రాంతం అన్నిరంగాల్లో పురోగాభివృద్ధి సాధిస్తుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చిన్నారి ముత్యాల సాయిసింధుతో పాటు తెలంగాణ ఉద్యమకారుడు ధరంసోత్ నారాయణ్ సింగ్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గోనె శ్యామ్ రావు, కొండి సాయికిరణ్ నేత, పద్మశాలి నాయకులు వేముల వెంకన్న, దొంతు నరేష్, గంద్రాతి మల్లేష్, రావిశెట్టి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామసభలు జవాబుదారీతనంగా నిర్వహించాలి

## ➲ హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య




**వరంగల్ వాయిస్, ఆత్మకూర్ :** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అమలు చేసేందుకుగాను నిర్వహించే గ్రామ సభలు జవాబుదారీతనంగా ఉండాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. గురువారం ఆత్మకూరు మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో మండల స్థాయి ఆఫీసర్స్ (పంచాయతీ సెక్రెటరీలు, ఫీల్డ్ అసిస్టెంట్స్, టెక్నికల్ అసిస్టెంట్ తో నిర్వహించిన అవగాహన సదస్సు, శిక్షణ కార్యక్రమం, గ్రామస్థాయి బృందాలు, క్లస్టర్ స్థాయి అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ఈనెల 21 నుంచి 25 వరకు నిర్వహించే గ్రామసభలు ప్రభుత్వం అమలు చేయనున్న రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలపై నిర్దేశించిన భూములను, మైనింగ్ భూముల వివరాలు ఖచ్చితంగా సేకరించాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వం కొనుగోలు చేసిన భూముల వివరాలు సూచించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ ఉత్తర్వులను అనుసరించి సేకరించిన వివరాలను గ్రామపంచాయతీ నోటీసు బోర్డుపై ఉంచి అభ్యంతరాలను స్వీకరించాలని, సేకరించిన వివరాలను మండల స్థాయి అధికారులకు తెలియజేయాలన్నారు. లేఅవుట్ మినహా, పడావున్న భూములను కూడా రైతు భరోసా పథకానికి అర్హులుగా గుర్తించాలని కలెక్టర్ తెలిపారు. అదే విధంగా ప్రభుత్వం నిర్దేశించిన విధంగా ఆదాయ వివరాలను సేకరించి అర్హులైన రేషన్ కార్డుల జాబితాలు లబ్ధిదారులు మధ్య దళారులను ఆశ్రయించకుండా సరియైన రీతిలో అర్హులైన వారి జాబితాలు గ్రామ సభలో ప్రజలకు నివేదించాలని కలెక్టర్ తెలిపారు. గ్రామ సభలకు ముందే ఒకరోజు ప్రజలను వచ్చి అభ్యంతరాలను సేకరించి, ఉన్నతాధికారుల సలహా మేరకు తుది జాబితాను తయారుచేసి గ్రామ సభలలో జాబితాను ప్రదర్శించాలన్నారు. గ్రామ సభలలో స్థానిక లబ్ధిదారులతో పాటు గ్రామస్థాయి ఇందిరమ్మ కమిటీలను కూడా ఆహ్వానించాలని కలెక్టర్ సూచించారు. పెండింగ్ సర్వేలు ఉన్న యెడల రేపటిలోగా పూర్తి చేయాలని సేకరించిన డేటాను పూర్తిస్థాయిలో భద్రంగా ఉంచి కంప్యూటరీకరణ చేయాలని కలెక్టర్ తెలిపారు. గ్రామస్థాయి కమిటీలు, సబ్ కమిటీలు వారికి నిర్దేశించిన విధంగా పూర్తిస్థాయిలో సమర్థవంతంగా పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవో కె.నారాయణ, తహసీల్దార్ జగన్మోహన్ రెడ్డి, మండల అభివృద్ధి అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఏవో శ్రీనివాస్, ఎంపీఓ విమల, గ్రామపంచాయతీ కార్యదర్శులు, స్పెషల్ అధికారులు, ఏఈఓలు, ఏఈవోలు, ఆర్ఐలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** వరంగల్ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే కొండా సురేఖ మురళీ దంపతులు వరంగల్ ను అభివృద్ధి పథంలో నడపాలని వారు చెప్పిన మాటకు 32వ డివిజన్ లో పలు కాలనీల్లో అభివృద్ధికి బాటలు వేస్తున్నామని కార్పొరేటర్ పల్లం పద్మ రవి అన్నారు. గ్రేటర్ వరంగల్ 32వ డివిజన్ లోని జై భీమ్ నగర్ శ్మశాన వాటిక అభివృద్ధికి సుమారు రూ.60 లక్షలతో పనులకు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘం ఆర్గనైజర్ బొమ్మల అంబేద్కర్, భవన్ కమిటీ నాయకులు మల్లేశం, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు జక్కుల రాజు, మహిళా నాయకులు తరాల రాజమణి, వార్డు పెద్దలు కదారి కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సందీప్, కత్తెరశాల వేణు, శోభన్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు రాంప్రసాద్, భాస్కర్, గౌతమ్, నిశాంత్, రాజు, సుధాకర్, రవి, దామోదర్, సురేష్, రమేష్, రాజేందర్, కృష్ణ రాజు, రజినీ, స్వామి, కుమార్, స్వామి, తదితరుల పాల్గొన్నారు.

# అర్హులకు ప్రభుత్వ పథకాలు అందేలా చూడండి



**వరంగల్ వాయిస్, పరకాల :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 26 జనవరి 2025 నుంచి ప్రారంభం చేసే రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఆహార భద్రత కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల గురించి ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలపై అవగాహన కల్పించడానికి బుధవారం మండల ప్రత్యేక అధికారి అధ్యక్షతన మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. నూతన ఆహార భద్రత కార్డుల జారీ, రైతు భరోసా గురించి తహసీల్దారు ఏ.వెంకట భాస్కర్, మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్ లు వివరించారు. రైతు ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల మంజూరీపై మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు, ఏపీఓ ఇందిరలు వివరించారు. అలాగే పరకాల మున్సిపాలిటీ పరిధిలో ఉన్న వార్డులలో చేపట్టే వెరిఫికేషన్ గురించి మున్సిపల్ కమిషనర్ తెలిపారు. గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, ఏఈఓలు, ఆర్ఐలు, పంచాయతీ కార్యదర్శులు, మున్సిపల్ వార్డ్ ఆఫీసర్లు, క్లస్టర్ ఆఫీసర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు హాజరయ్యారు.

# శ్రీరామ కథాసుధ ఆవిష్కరణ



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** గొప్ప కవి పండితుడు ఆధ్యాత్మిక ఆధునిక రచనల సారాన్ని సాధికారికంగా నిర్వచించగల నిష్ణాతుడు, వయోవృద్ధుడు, కళ్లు కనపడకపోయినా పద్యాలను అలవోకగా చెబుతూ రాయిస్తున్న మహానుభావుడు ఆచార్యులు కోవెల సుప్రసన్నాచార్య, అట్లా సుప్రసన్నాచార్య అతికొద్ది సమయంలోనే ఆశువుగా చెబుతుంటే వాటిని ఒక పుస్తకంగా కవి పాతూరి రఘురామయ్య 'శ్రీ సీతారామ కథ సుధ' (చంపూ కావ్యం) గా రూపొందించాడు. ఈ కావ్యాన్ని సృజన లోకం ప్రచురించింది. ఈ ప్రచురణను బుధవారం సుప్రసన్నాచార్య చేత వారి స్వగృహమైన గోపాలపురంలో ప్రముఖ కవులైన రామచంద్రమౌళి పొట్లపల్లి శ్రీనివాసరావులు ఆవిష్కరింప చేయించారు. పరిశోధకురాలు డాక్టర్ కోవెల శ్రీలత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆచార్య కోవెల సుప్రసన్నచార మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలలో అత్యధిక సాహితీ సంపద కలిగి ఉండి ప్రథమ స్థానం నిలిచే జిల్లాగా వరంగల్ కు ఖ్యాతి దక్కుతుందన్నారు. కనీసం రెండు శతాబ్దాల సాహితీ చరిత్రను వెలికి తీసి రికార్డు చేస్తే రెండు వేయిల పేజీలైనా సరిపోవన్నారు. దీనిని అక్షరీకరించాల్సిన బాధ్యత ఇవ్వాల్టి పరిశోధకులు, సాహితీపరులతో పాటు చరిత్రకారుల మీద ఉందన్నారు.

# 5 కేజీల గంజాయి పట్టివేత




**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** కేసముద్రం మండలం కోరుకొండపల్లి క్రాస్ రోడ్ వద్ద పోలీసులు వాహనాలను తనిఖీ చేశారు. ఎర్టిగా వాహనంలో అక్రమంగా తరలిస్తున్న రూ.1లక్ష 25 వేల విలువైన 5 కేజీల ఎండు గంజాయి స్వాధీనం చేసుకొని ఇద్దరి వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. ఎర్టిగా వాహనం, రెండు సెల్ ఫోన్లు సీజ్ చేశారు. ఈ సందర్భంగా ప్రతిభ చూపిన ఎస్సై మురళీధర్, పోలీస్ సిబ్బంది ఆర్ రాజు, కె రామకృష్ణ, డి మహేంద్ర, బి వెంకన్న, కె మధులను మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య అభినందించారు.

# ప్రభుత్వానికి ప్రజలకు వారధి వరంగల్ వాయిస్

## కొయ్యూరు ఎస్సై నరేష్



**వరంగల్ వాయిస్, మల్హర్ :** వరంగల్ వాయిస్ దిన పత్రిక వారిక క్యాలెండర్ ను బుధవారం కొయ్యూరు ఎస్సై వడ్లకొండ నరేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పని చేస్తూ అనతి కాలంలోనే అందరి మన్ననలను, ఆదరాభిమానాలను వరంగల్ వాయిస్ దిన పత్రిక సొంతం చేసుకుందన్నారు. రానున్న కాలంలో వరంగల్ వాయిస్ దిన పత్రిక మరిన్ని విజయాలు అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మల్హర్ రిపోర్టర్ ముల్కల్ల గణపతి, ఆర్చిట్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ (ఎర్రగుంటపల్లి) కరస్పాండెంట్ నేరెళ్ల అశోక్ పాల్గొన్నారు.

# విజేతలకు బహుమతుల ప్రదానం



**వరంగల్ వాయిస్, ఆత్మకూర్ :** మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు పాపని రవీందర్ ఆధ్వర్యంలో కీ" శే" పాపని లలిత-విశ్వనాథం జ్ఞాపకార్థం గ్రామ స్థాయి కబడ్డీ, వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బహుమతి ప్రదానం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి హాజరై బహుమతులు ప్రదానం చేశారు. వాలీబాల్, కబడ్డీ క్రీడల్లో ప్రథమ బహుమతి రూ.3500/, ద్వితీయ బహుమతి రూ.2500, మెమెంటో విజేతలకు అందజేశారు. ఈ సందర్భంగా ధర్మారెడ్డి మాట్లాడుతూ యువతలో ఉన్న స్కిల్స్ బయటికి తేవడానికి చదువుతో పాటు క్రీడలు ఎంతో దోహదపడుతాయన్నారు.యువత కోసం ఈ టోర్నమెంట్ నిర్వహించిన పాపని రవీందర్ ను చల్లా అభినందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# టీపీయూఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ



**వరంగల్ వాయిస్, కరీంనగర్ :** తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం కరీంనగర్ జిల్లా కాలమానిని కరీంనగర్ ఆర్డీఓ కుందారపు మహేశ్వర్ చేతుల మీదుగా బుధవారం ఆర్డీఓ క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలోని పద్మశాలీల సంక్షేమం కొరకు ఏర్పాటు చేసుకున్న ఈ సంఘాన్ని ప్రతి ఒక్క పద్మశాలి కుల బాంధవులు ఉపయోగించుకోవాలని, దీని ద్వారా ఉద్యోగులకు, పద్మశాలీలకు చాలా ఉపయోగకరమైన కార్యక్రమాలు చేస్తున్నామని, రాష్ట్ర స్థాయిలో కూడా చాలా మంది దీని ద్వారా లబ్ది పొందుతున్నారు. ప్రతి సంవత్సరం విద్యార్థులకు పురస్కారాలు, ఉత్తమ ఉద్యోగులకు అవార్డులు, పేదవారిని ఆదుకోవటం లాంటి కార్యక్రమాలులతో పాటుగా అన్ని జిల్లాలలో మ్యారేజ్ బ్యూరోలు నిర్వహిస్తున్నామని, సేవా కార్యక్రమాలు అన్ని కూడా ఉద్యోగులు సహాయ సహకారాలతో వారు నిర్వహిస్తున్నామని, ఈ రాష్ట్ర పద్మశాలి సంఘానికి సొంత కార్యాలయ భవనం కూడా హైదరాబాద్ లో కలిగి ఉన్నదని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు బింగి చిరంజీవి, ప్రధాన కార్యదర్శి చిందం శ్రీనివాస్, అసోసియేట్ అధ్యక్షులు ఆడేపు రాజేంద్రప్రసాద్, ఉపాధ్యక్షులు వంగా రవీందర్, మిట్టపల్లి రాజేంద్ర ప్రసాద్, జాయింట్ సెక్రటరీ దాసరి రాజమల్లు, ఆర్గనైజింగ్ సెక్రటరీ తడక సంతోష్, బసబత్తిని కుమార స్వామి, పబ్లిసిటీ సెక్రటరీ దూస రాజశేఖర్, కార్యవర్గ సభ్యులు దూస శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు చేరువైన వరంగల్ వాయిస్

## బీఆర్ఎస్ యువనేత సాయి కుమార్



**వరంగల్ వాయిస్, రేగొండ :** తి తక్కువ సమయంలో వరంగల్ వాయిస్ సాయంకాల దినపత్రిక ప్రజలకు ఎంతో చేరువైందని సాంబారి సాయి కుమార్ అన్నారు. బుధవారం ఉమ్మడి రేగొండ మండలం కేంద్రంలోని రావులపల్లి గ్రామంలో ఉన్న ఫామ్ హౌస్ లో బీఆర్ఎస్ యువజన నాయకులు సాంబారి సాయి కుమార్ ఇతరులతో కలిసి వరంగల్ వాయిస్ దినపత్రిక 2025 క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సాయికుమార్ మాట్లాడుతూ పత్రికలు ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నాయని, ప్రజలకి ప్రభుత్వానికి మధ్య వారధిగా వ్యవహరిస్తున్నాయన్నారు. రానున్న రోజులలో వరంగల్ వాయిస్ దినపత్రిక మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అనంతరం ఉమ్మడి మండల జర్నలిస్టులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ రిపోర్టర్లు బత్తుల వెంకటేశ్వర్లు, బండి సమ్మయ్య, వరంగల్ వాయిస్ రిపోర్టర్ ఆనంద్ నేత, సిరికొండ వీరాభిమాని కందకట్ల రాజు, తదితరులు పాల్గొన్నారు.

# 19న ఉద్యమకారుల యాత్ర



**వరంగల్ వాయిస్, శాయంపేట :** ఈ నెల 19న నిర్మించబోయే చలో మానుకోట తెలంగాణ ఉద్యమకారుల హక్కుల సాధనకై ఏర్పాటు చేసిన ఉద్యమకారుల యాత్రకు మండల కేంద్రం నుంచి పెద్ద ఎత్తున తెలంగాణ ఉద్యమకారుల తరలిరా రావాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కో కన్వీనర్ పొడి శెట్టి గణేష్ పిలుపునిచ్చారు. స్థానిక ఎస్వీకేకే ఫంక్షన్ హాల్ లో బుధవారం ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు ఇమిడిశెట్టి రవీందర్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి గణేష్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల హక్కుల కోసం పోరాడే సమయం సందర్భం వచ్చిందని, కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా 250 చదరపు గజాల ఇంటి స్థలం, ప్రతినెల రూ.25 వేలు గౌరవ వేతనం అమలు చేసే దిశగా కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చల్ల శ్రీనివాసరెడ్డి, టీయూఎఫ్ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు గిద్దె మారి సురేష్, పల్లె బోయిన సారయ్య, టీయూఎఫ్ యూత్ జిల్లా అధ్యక్షుడు కొమ్ముల శివ, మండల కోశాధికారి కానుగుల నాగరాజు, వనం దేవరాజు, తుమ్మ ప్రభాకర్, బాసాని సాంబమూర్తి, నమిత బాజీ అశోక్ అరికెళ్ల వెంకట్, బొంతల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పక్షపాతి స్వరాజ్ న్యూస్

## 2025 క్యాలెండర్ ను ఆవిష్కరించిన వైద్యం గౌతం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ప్రజల పక్షాన నిలుస్తూ ప్రజా సమస్యలపై గళం ఎత్తుతున్న స్వరాజ్ న్యూస్ భవిష్యత్తులో మరింతగా జనాధారణ పొందాలని ప్రముఖ వైద్యులు జనరల్ ఫిజీషియన్, డయాబెటాలజిస్ట్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వైద్యం గౌతం ఆకాంక్షించారు. 2025 వరంగల్ ఉమ్మడి జిల్లా స్వరాజ్ న్యూస్ క్యాలెండర్ వైద్యం గౌతం ఆవిష్కరించి, అఖిల భారత పద్మశాలి సంఘం పెద్దలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ ఉమ్మడి జిల్లా స్వరాజ్ క్యాలెండర్ ఎంతో బాగుందని, ప్రజలకు అవసరమయ్యే న్యూస్ తో ముందుకు వెళ్తూ ప్రజాదరణ పొందుతున్న స్వరాజ్ న్యూస్ ఛానల్ మరింతగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వడ్నాల నరేందర్, హనుమకొండ, వరంగల్ జిల్లాల అధ్యక్షులు బచ్చు ఆనందం, ఆడెపు రవీందర్, రాష్ట్ర కార్యదర్శి వైద్యం రాజగోపాల్, తవుటం రవీందర్, రాష్ట్ర నాయకులు గడ్డం భాస్కర్, వరంగల్ వాయిస్ దినపత్రిక ఎడిటర్ గడ్డం కేశవమూర్తి, జిల్లా ఉపాధ్యక్షులు వెంగళ వేణుగోపాల్, నల్లాల సత్యనారాయణ, గైని సత్యనారాయణ, గజ్వేల్లి రవీందర్, చేరాల సూర్యనారాయణ, బొజ్జ దేవేందర్, నాంపల్లి ప్రభాకర్ పాల్గొన్నారు.

# మహిళలు అన్నింటా రాణించాలి

## ◆ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** పెద్దవంగర మండల కేంద్రంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో హనుమాడ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ముత్యాల ముగ్గుల పోటీలు అట్టహాసంగా నిర్వహించబడ్డాయి. ఈ పోటీలలో వివిధ ప్రాంతాల నుంచి పాల్గొన్న మహిళలు తమ ప్రతిభను ప్రదర్శించారు. సాంప్రదాయ ఆచారాలను, కళాత్మక నైపుణ్యాలను గుర్తించి ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఈ పోటీలు నిర్వహించబడ్డాయి. విజేతలకు బహుమతులు పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి దంపతుల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. సాంస్కృతిక విలువలు సాంప్రదాయ కళారూపాలను ప్రోత్సహించడం సమాజంలో సానుకూలతను పెంచుతుందన్నారు. ముఖ్యంగా మహిళల సృజనాత్మకతకు ప్రోత్సాహం కల్పించడం ద్వారా వారి ఆత్మవిశ్వాసం పెరుగుతుందని వారు అభిప్రాయపడ్డారు. కళారూపాల సంరక్షణ ముత్యాల ముగ్గుల వంటి భారతీయ సంప్రదాయ కళల ప్రాధాన్యతను గుర్తించి, భవిష్యత్ తరాలకు అవగాహన కల్పించడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలకమని వారు పేర్కొన్నారు. సమాజ సేవలో భాగస్వామ్యం కావాలని హనుమాడ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న ఈ ప్రయత్నం ఇతరులకు ప్రేరణగా నిలుస్తుందని, సామాజిక సేవలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పోటీల్లో పాల్గొన్న వారందరికీ అభినందనలు తెలియజేస్తూ, విజేతల ప్రతిభను ప్రశంసించారు. ఈ కార్యక్రమం స్థానికంగా మంచి స్పందన పొందింది. ఇది కేవలం సాంస్కృతిక కార్యక్రమమే కాకుండా, మహిళల సామర్థ్యాలను వెలికితీసే ప్రయత్నంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజేందర్ రెడ్డి, తొర్రూరు బ్లాక్ అధ్యక్షుడు హామ్యా నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు సురేష్, మహిళ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

# వైద్య శిబిరాన్ని సందర్శించిన డీఎంహెచ్ఓ అప్పయ్య




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఐనవోలు జాతరలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని బుధవారం హనుమకొండ జిల్లా డీఎంహెచ్ఓ డాక్టర్ ఎ.అప్పయ్య సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐనవోలులో 50 మంది, అలాగే కొత్తకొండలో 40 మంది వైద్యాధికారులు, సూపర్ వైజర్లు, స్టాఫ్ నర్సులు ,హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, ఎంఎన్ఓలు, ఆశాలు మూడు షిఫ్టులలో సేవలు అందించినట్లు తెలిపారు. కొత్తకొండ జాతరలో 1071 అలాగే ఐనవోలులో 3728 మందికి సేవలందించినట్లు ఇందులో12గురికి ఇన్ పేషెంట్ గా సేవలందించినట్లు అలాగే ముగ్గురిని మెరుగైన వైద్య సేవల కోసం రిఫర్ చేసినట్లు ఆయన తెలిపారు. అలాగే వివిధ ఆరోగ్య కార్యక్రమాలకు సంబంధించిన కరపత్రాలు పంపిణీ చేసినట్లు అలాగే జాతరలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కలిగించినట్లు ఆయన తెలిపారు. ఐనవోలు వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్, ముల్కనూర్ వైద్యాధికారి డాక్టర్ ప్రదీప్ రెడ్డి నేతృత్వంలో భక్తులకు సేవలు అందించిన సిబ్బందిని డీఎంహెచ్ఓ ఈ సందర్భంగా అభినందించారు. భక్తుల రద్దీ ఉన్నందువలన రాత్రి వరకు సేవలందించాలని ఆయన వైద్యాధికారులు సిబ్బందికి సూచించారు.

# యాఖుబ్ షరీఫ్ దర్గాకు చాదర్ అందజేత



**వరంగల్ వాయిస్, దామెర :** ఈ నెల 16 ,17 తేదీలలో అన్నారం షరీఫ్ ఉర్సు ఉత్సవాలకు బుధవారం పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి వారి స్వగృహం నుంచి యాఖుబ్ షరీఫ్ దర్గాకు సమర్పించుటకు గిలాఫ్ చాదర్ జిల్లా మైనారిటీ నాయకులకు అందజేశారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ అన్నారం షరీఫ్ దర్గా మత సామరస్యానికి ప్రతీక అని, ఆ దేవుడి ఆశీస్సులతో అందరు సోదరబావంతో ఉండాలని ఆకాంక్షించారు. జిల్లా మైనార్టీ అధ్యక్షుడు నయీమోద్దీన్, దామెర మాజీ వైస్ ఎంపీపీ జాకీర్ అలీ, జిల్లా మైనారిటీ నాయకులు జలాలొద్దిన్, ఇస్మాయిల్, సంగెం మాజీ కో అప్షన్ మన్సూర్ అలీ, షకీల్, సలీమ్, ఆరీఫ్, అజ్మత్, ఆబిద్, ఇక్బాల్, మహమ్మద్ ఖైరత్, ఆఫ్రోజ్, అమీనా బీ, కరీమా బీ, ఆత్మకూరు దామెర అధ్యక్షులు సంజీవ రెడ్డి, గండు రాము, పెద్దాపురం సొసైటీ చైర్మన్ బొల్లు రాజు, కొగిల్వాయి ఎంపీటీసీ కిరణ్, మాజీ సర్పంచ్ రఘుపతి రెడ్డి పాల్గొన్నారు.

# సంక్షేమ వసతి గృహాల నిర్వహణపై సమీక్ష



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, గిరిజన, అన్ని సంక్షేమ వసతి గృహాల నిర్వహణపై జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. బుధవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, రెవెన్యూ కె.వీరబ్రహ్మాచారిలతో కలిసి సంబంధిత ప్రత్యేక అధికారులు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ లతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జడ్పీసీఓ పురుషోత్తం, జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రవీందర్ రెడ్డి, అన్ని విభాగాల జిల్లా అధికారులు, సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలి

## ➲ పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలనీ, అది ప్రతి ఒక్కరి బాధ్యత అని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. దేవరుప్పుల మండల కేంద్రంలో హనుమాడ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ముత్యాల ముగ్గుల పోటీలు అట్టహాసంగా నిర్వహించబడ్డాయి. ఈ పోటీలలో వివిధ ప్రాంతాల నుండి పాల్గొన్న మహిళలు తమ ప్రతిభను ప్రదర్శించారు. సాంప్రదాయ ఆచారాలను, కళాత్మక నైపుణ్యాలను గుర్తించి ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఈ పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు స్థానిక పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రాజరామ్మోహన్ రెడ్డి దంపతుల చేతుల మీదుగా అందజఏశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సాంస్కృతిక విలువలు సాంప్రదాయ కళారూపాలను ప్రోత్సహించడం సమాజంలో సానుకూలతను పెంచుతుందని, ముఖ్యంగా మహిళల సృజనాత్మకతకు ప్రోత్సాహం కల్పించడం ద్వారా వారి ఆత్మవిశ్వాసం పెరుగుతుందని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీ రామ్, మహిళ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

# 90స్ మిడిల్ క్లాస్ బయోపిక్‌కి సీక్వెల్






### హీరో ఎవరంటే..?

గత ఏడాది 90 ఏ మిడిల్ క్లాస్ బయోపిక్ అనే వెబ్ సిరీస్‌తో వచ్చి సూపర్ హిట్ అందుకున్నాడు దర్శకుడు ఆదిత్య హాసన్ టాలీవుడ్ నటుడు శివాజీ కీలక పాత్రలో నటించిన ఈ సిరీస్‌లో వాసంతిక, రోహన్, స్నేహల్ కామత్ కీలక పాత్రల్లో నటించారు. ఈటీవీ విన్‌లో విడుదలైన ఈ సిరీస్ సూపర్ హిట్ అందుకుంది. అయితే ఈ వెబ్ సిరీస్ అనంతరం దర్శకుడు ఆదిత్య హాసన్ ఆనంద్ దేవరకొండతో ఒక సినిమా చేయబోతున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. లవ్ స్టోరీ బ్యాక్ డ్రాప్‌లో ఈ సినిమా రానుండగా.. సితార ఎంటర్‌టైనమెంట్స్, ఫోర్చున్ ఫోర్ సినిమాస్ బ్యానర్‌లపై నాగవంశీ ఈ సినిమాను నిర్మించబోతున్నాడు. తాజాగా ఈ ప్రాజెక్ట్‌ను సంబంధించిన అనౌన్స్‌మెంట్ వీడియోను సంక్రాంతి పండుగ కానుకగా పంచుకున్నారు మేకర్స్. ప్రోడక్షన్ 32 అంటూ వస్తున్న ఈ చిత్రం 90స్ ఏ మిడిల్ క్లాస్ బయోపిక్ సీక్వెల్‌గా రాబోతుంది. ఇందులో శివాజీ చిన్న కొడుకు పాత్రలో ఆనంద్ దేవరకొండ కనిపించబోతున్నాడు. బేబీ సినిమాతో గుర్తింపు తెచ్చుకున్న వైష్ణవి చైతన్య ఈ సినిమాలో కథానాయికగా నటిస్తుంది. లవ్ స్టోరీ బ్యాక్ డ్రాప్‌లో ఈ సినిమా రాబోతున్నట్లు దర్శకుడు ఆదిత్య హసన్ ప్రకటించాడు. ప్రస్తుతం వైరల్ అవుతున్న ఈ వీడియోను మీరు కూడా చూసేయండి.

# దేవరకొండతో క్రికెటర్ తిలక్ వర్మ సెల్ఫీ



రౌడి బాయ్ విజయ్ దేవరకొండతో టీమ్ ఇండియా యువ క్రికెటర్ తిలక్ వర్మ సెల్ఫీ దిగాడు. వీరిద్దరి కలిసి ఒకే ఫ్లైట్‌లో ప్రయాణిస్తుండగా.. విజయ్‌ని చూసిన తిలక్ వర్మ అతడితో కలిసి సెల్ఫీ దిగి సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. మిమ్మల్ని ఫ్లైట్‌లో కలుసుకోవడం చాలా ఆశ్చర్యంగా ఉంది అన్న. మిమ్మల్ని కలుసుకోవడం నా అదృష్టం. మళ్లీ కలుద్దాం. అంటూ తిలక్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో రాసుకోచ్చాడు. కాగా ఇందుకు సంబంధించిన ఫొటో వైరల్‌గా మారింది. విజయ్ సినిమాల విషయానికి వస్తే.. ప్రస్తుతం జెర్సీ దర్శకుడు గౌతమ్ తిన్నూరితో కలిసి వీడి 12 అనే ప్రాజెక్ట్ చేస్తున్నాడు. యాక్షన్ స్పై బ్యాక్‌డ్రాప్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో సితార ఎంటర్‌టైనమెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ నిర్మిస్తున్నాడు. తిలక్ విషయానికి వస్తే.. గత ఏడాది నవంబర్‌లో జరిగిన దక్షిణాఫ్రికా పర్యటనలో అదరగొట్టాడు. నాలుగు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను 3–1తో కైవసం చేసుకోవడంలో తిలక్ కీలక పాత్ర పోషించాడు. మరోవైపు జనవరి 22 నుంచి భారత జట్టు ఇంగ్లాండ్‌తో 5 మ్యాచుల టీ20 సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్‌కు తిలక్ వర్మ ఎంపిక అయ్యాడు.




# పొంగల్ స్పెషల్.. జైలర్- 2 టీజర్ రిలీజ్

కోలీవుడ్ దర్శకుడు నెల్సన్ దిలీప్‌కుమార్ తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ కాంబోలో వచ్చిన బ్లాక్ బస్టర్ చిత్రం జైలర్. రజనీకాంత్‌కి చాలా రోజుల తర్వాత ఒక కమర్శియల్ బ్లాక్‌బస్టర్‌ని అందించింది ఈ చిత్రం. అయితే ఈ సినిమాకి సీక్వెల్ తీయబోతున్నట్లు దర్శకుడు నెల్సన్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించి ప్రీ ప్రోడక్షన్ పనులు కూడా పూర్తయినట్లు తెలుస్తుంది. ఇదిలావుంటే ఈ సినిమా నుంచి పొంగల్ కానుకగా.. అనౌన్స్‌మెంట్ టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్. హుకుం సాంగ్‌తో సాంగ్‌తో స్టార్ట్ అయిన జైలర్`2 టీజర్ గూస్ బంప్స్ తెప్పించేలా ఉంది. ప్రస్తుతం వైరల్ అవుతున్న ఈ టీజర్‌ను మీరూ చూసేయండి.

# గేమ్‌ఛేంజర్‌కు పైరసీ కష్టాలు

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, కియార అద్వానీ జంటగా నటించిన తాజా చిత్రం గేమ్ ఛేంజర్. దిగ్గజ దర్శకుడు శంకర్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చి మిక్స్‌డ్ టాక్‌తో ప్రస్తుతం థియేటర్‌లలో రన్ అవుతుంది. అయితే ఈ సినిమా వచ్చి వారం కూడా కాకుండానే లోకల్ ఛానల్‌లో ప్రసారం అయ్యింది. దీనికి సంబంధించిన స్క్రీన్ షాట్‌లను నెటిజన్లు ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. అయితే ఈ విషయంపై స్పందించిన టాలీవుడ్ నిర్మాత శ్రీనివాస కుమార్ (ఎస్‌కేఎన్) ఆగ్రహం వ్యక్తంచేశారు. ఒక సినిమా వెనక కొన్ని వేల మంది శ్రమ దాగి ఉంటుందని తెలిపారు. ఇది ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదు. ఒక సినిమా విడుదలై 4 నుంచి 5 రోజులు కాకుండానే లోకల్ కేబుల్ ఛానల్‌తో పాటు బస్సుల్లో ప్రసారం చేస్తున్నారు. ఈ విషయం తీవ్ర ఆందోళనకు గురి చేస్తుంది. సినిమా అంటే కేవలం దర్శకుడు, హీరో, నిర్మాతలే కాదు. ఇది నాలుగేండ్ల కృషి. ఇలా ఆన్‌లైన్ పైరసీ చేస్తున్నప్పుడు సినిమా విజయంపై ఆధారపడి జీవిస్తున్న డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్ల గురించి ఆలోచించండి. ఇలా చేయడం వలన చిత్ర పరిశ్రమ భవిష్యత్తుకు కూడా ముప్పు ఉంటుంది. ఈ చర్యలపై ప్రభుత్వం సీరియస్ యాక్షన్ తీసుకునే టైం వచ్చింది. సినిమాను కాపాడడానికి, భరోసానివ్వడానికి అందరం కలిసి పని చేద్దాం  అని ఎక్స్ వేదికగా రాసుకోచ్చాడు. మరోవైపు నిర్మాత దిల్ రాజు కూడా ఈ సినిమాపై స్పందిస్తూ.. ప్రేక్షకులందరీకి మా చిత్రయూనిట్ తరపున ఒకటే విన్నపం. మా సినిమాను థియేటర్లోనే చూడండి. బస్సుల్లో కానీ.. లోకల్ ఛానల్‌లో కానీ చూసి పైరసీని ఎంకరేజ్ చేయకండి. అంటూ దిల్ రాజు చెప్పుకోచ్చాడు.

### గేమ్‌ఛేంజర్‌పై నేను సంతృప్తిగా లేను : శంకర్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, కియార అద్వానీ జంటగా నటించిన తాజా చిత్రం గేమ్ ఛేంజర్. దిగ్గజ దర్శకుడు శంకర్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చి మిక్స్‌డ్ టాక్‌తో ప్రస్తుతం థియేటర్‌లలో రన్ అవుతుంది. అయితే ఈ సినిమా రన్‌టైంకి సంబంధించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు దర్శకుడు శంకర్.  ఆయన మాట్లాడుతూ.. గేమ్ ఛేంజర్ రన్‌టైంతో నేను సంతృప్తిగా లేనని వెల్లడిరచారు. మొదటగా నేను అనుకున్న దాని ప్రకారం.. ఈ చిత్రం 5 గంటల రన్‌టైంతో ఉండాలి. కానీ సమయాభావం వల్ల కొన్ని సీన్స్ కట్ చేయాల్సి వచ్చింది. దీంతో సినిమా అనుకున్నంతా మంచిగా రాలేదు అంటూ శంకర్ వెల్లడిరచారు. దీంతో ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, శంకర్ కాంబినేషన్ అనగానే ఓ స్థాయిలో అంచనాలు ఏర్పడ్డాయి. శంకర్ నేరుగా తెలుగులో తీసిన తొలి సినిమా కావడం, దిల్ రాజు లాంటి నిర్మాత చేతులు కలపడం, సంక్రాంతి బరిలో అందరికంటే ముందుగా అడుగుపెట్టడం.. ఇలా ఎన్నో ప్రత్యేకతలు, అంచనాలున్న సినిమాగా 'గేమ్ ఛేంజర్' ప్రేక్షకులు ముందుకు వచ్చింది. అయితే అంచనాలు భారీగా ఉన్నప్పటికి రోటీన్ కథ అవ్వడంతో ప్రేక్షకులు ఈ సినిమాని తిప్పికొట్టారు.





# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

- 16 నుంచి 20 వరకు క్షేత్ర స్థాయి పరిశీలన
- 21 నుంచి 25 వరకు గ్రామ, వార్డు సభలు
- సందేహాల నివృత్తికి టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 3424
- ప్రకటించిన కలెక్టర్ సత్య శారద



**వరంగల్ వాయిస్, వరంగల్ :** అర్హులందరికి ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు అందించేందుకు పటిష్ట కార్యాచరణ అమలు చేస్తున్నట్లు వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అందుకు గాను ఈ నెల 16 నుంచి 20 వరకు క్షేత్ర స్థాయి పరిశీలన, 21 నుంచి 25 వరకు గ్రామ, వార్డు సభలను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఇందుకుగాను జిల్లా ప్రజలు సహకరించాలని ఆమె కోరారు. నాలుగు పథకాల క్షేత్ర స్థాయిలో పరిశీలన, గ్రామసభల నిర్వహణకు జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణిని జిల్లా నోడల్ అధికారిగా నియమించినట్లు తెలిపారు. పథకాల వారిగా రైతు బంధుకు జిల్లా వ్యవసాయ అధికారిని, ఇందిరమ్మ ఆత్మీయ పథకానికి జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి (డీఆర్డీఓ)ను, రేషన్ కార్డులకు జిల్లా పౌరసరఫరాల అధికారి, ఇందిరమ్మ ఇండ్ల పథకానికి జిల్లా పరిషత్ సీఈఓను నోడల్ అధికారులుగా నియమించినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని 11 మండలాలు, 32 జీడబ్ల్యూఎంసీ వార్డులు, నర్సంపేట, వర్షన్నపేట వార్డులకు మండల ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో బృందాలను నియమించామన్నారు.

రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం నుంచి ప్రారంభించనుందని, వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా పంట వేసినా, వేయక పోయినా అందుతుందని, రైతులు అనవసర అపోహలు పెట్టుకోవద్దని, రైతు భరోసా పథకానికి ఎటువంటి పరిమితులు లేవని, వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు 12 వేలు పెట్టుబడి సహాయం ప్రభుత్వం అందిస్తుందని కలెక్టర్ తెలిపారు. భూమిలేని వ్యవసాయ కూలీల కుటుంబాలకు ఏడాదికి రూ.12 వేలు అందించనున్నట్లు, ఒక్కో విడతకు రూ.6 వేల చొప్పున రెండు విడతలుగా అందించేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ప్రారంభించనుందన్నారు. 2023–24 సంవత్సరానికి ఉపాధి హామీ క్రింద పని చేసి భూమి లేని రైతు కుటుంబాలకు ఈ పథకం వర్తిస్తుందని అన్నారు. జిల్లాలో 20 రోజులు ఉపాధి హామీ కూలీలుగా పని చేసిన కార్మికుల జాబితాను తీసుకొని ఆధార్ కార్డు ట్యాగ్ ప్రకారం పరిశీలిస్తూ భూమిలేని కుటుంబాలను ఎంపిక చేయడం జరుగుతుందని, ఇందిరమ్మ ఇండ్ల సర్వే ద్వారా సొంత భూమి ఉండి ఇండ్లు లేని కుటుంబాల జాబితాను సిద్ధం చేశామని అన్నారు.

గ్రామాల వారీగా అర్హుల జాబితా సిద్ధం చేసిన తర్వాత, ఏ గ్రామంలో ఎంత మంది అర్హులకు మొదటి విడత ఇల్లు అందించాలనేది నిర్ణయం తీసుకోనున్నట్లు కలెక్టర్ సత్య శారద వెల్లడించారు. ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులతోపాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శులను, ఎంపీడీఓలను సంప్రదించి సందేహాలను నివృత్తి చేసుకోవాలన్నారు. ఇందుకుగాను కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ నెంబర్ 1800 425 3424 కు ఏర్పాటు చేసినట్లు ఆ ప్రకటనలో కోరారు.

# ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



- ఐఎన్టీయూసీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ బత్తిని సుదర్శన్ గౌడ్
- మెయిల్ ద్వారా సీఎంకు వినతి

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్స్, కార్మిక, కాంటాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఐఎన్టీయూసీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ బత్తిని సుదర్శన్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మెయిల్ ద్వారా వినతి పత్రాన్ని అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 13 నెలలు గడిచినా ఉద్యోగుల ముఖ్య మైన సమస్యలు పెండింగ్ లోనే ఉన్నాయన్నారు. ఉద్యోగుల జనరల్ ప్రావిడెంట్ ఫండ్ (జీపీఎఫ్) డబ్బులు విత్ డ్రా చేసుకుంటే వెంటనే ఇవ్వాలని, ఉద్యోగుల సరెండర్ డబ్బులు (ఈఎల్ఎస్) వెంటనే చెల్లించాలని, మెడికల్ రీ ఇంబర్స్మెంట్ బిల్లులు వెంటనే క్లియర్ చేయాలని, 317 జీఓ ద్వారా నష్ట పోయిన ఉద్యోగులకు వారు కోరుకున్న చోటుకి వెంటనే బదిలీ చేస్తూ ఉత్తర్వులు ఇవ్వాలని, పెండింగ్ లో ఉన్న నాలుగు డీఏలను వేంటనే చెల్లించాలని, పీఆర్సీ రిపోర్ట్ తెప్పించుకుని 50శాతం ఫిట్ మెంట్ ఇవ్వాలన్నారు. అదే విధంగా వైద్య ఆరోగ్య శాఖలో ఇటీవల పరీక్షలు నిర్వహించిన ఫార్మసిస్ట్స్, నర్సింగ్ ఆఫీసర్స్, ల్యాబ్ టెక్నీషియన్స్, ఏఎన్ఎంల రిజల్ట్స్ వెంటనే ప్రకటించి పోస్టింగ్ ఆర్డర్స్ ఇవ్వాలన్నారు. ఆయుష్ డిపార్ట్మెంట్ లోని 308 ఫార్మసిస్ట్ పోస్టులను డీ ఫార్మసీ, బీ ఫార్మసీ, ఎం ఫార్మసీ విద్యార్హతలున్న వారిచే మాత్రమే భర్తీ చేయాలని, గత 20సంవత్సరాలుగా నేషనల్ హెల్త్ మిషన్ కింద పని చేస్తున్న కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్, వివిధ ఏజెన్సీల ద్వారా పని చేస్తున్న ఉద్యోగులందరికీ సమాన పనికి సమాన వేతనాలు ఇచ్చి రెగ్యూలర్ చేయాలని బత్తిని సుదర్శన్ గౌడ్ కోరారు.

# ఎస్సీ వర్గీకరణకు బీసీ బిడ్డ మద్దతు

**సామాజిక నాయకుడు, ప్రముఖ వ్యాపారవేత్త ఆడెపు రవీందర్**

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** లక్ష డప్పుల వెయ్యి గొంతుకల మాదిగ మహా కళా నేతల సాంస్కృతిక యాత్రను విజయవంతం చేసే కార్యక్రమంలో భాగంగా బుధవారం పోచమ్మమైదాన్ సెంటర్ లోని రాణి రుద్రమదేవి విగ్రహం సాక్షిగా పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ కళాకారులు, గాయకులు గడ్డం సుధాకర్ అధ్యక్షత వహించగా మాదిగ దండోరా తొలి తరం నాయకులు.. పోలేపాక యాదగిరి ప్రసాద్, కళాకారులు లింగాల ఇమ్మానియేల్, ఆకులపల్లి రవీందర్, గద్దల కుమారస్వామి, నవీన్ల కుమారస్వామి, మైదం అశోకుడు, ప్రముఖ కళాకారుడు, వరంగల్ తూర్పు నియోజకవర్గ కన్వీనర్ బొడ్డు కుమారస్వామితో పాటు పలువురు కవులు, కళాకారులు, బహుజన వాదులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బీసీ బిడ్డ, ప్రముఖ వ్యాపారవేత్త, ప్రజా సేవకుడు, కళా ప్రేమికుడు ఆడెపు రవీందర్ మాట్లాడుతూ.. గత 30 సంవత్సరాల కాలం నుంచి ఎస్సీలో ఏబీసీడీ వర్గీకరణ అమలు కోరుతూ మందకృష్ణ మాదిగ చేస్తున్న పోరాటం హర్షించదగిందన్నారు. ప్రముఖ గాయకులు లింగాల ఇమ్మానియేల్, సామాజిక జనం పాట కవి గాయకులు బొడ్డు కుమారస్వామి ఆలపించిన జాతి చైతన్య గీతాలు సమావేశాన్ని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మరొక్క బీసీ బిడ్డ ఆడెపు నరేందర్, సాగర్, ప్రకాష్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



# పోపా క్యాలెండర్ ఆవిష్కరణ

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం, ఉమ్మడి వరంగల్ జిల్లా 2025 సంవత్సరం క్యాలెండర్ ను సంఘం కార్యాలయంలో బుధవారం హనుమకొండ జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మేన శ్రీను ఆవిష్కరించారు. ఈ సందర్బంగా మేన శ్రీను మాట్లాడుతూ, ఉమ్మడి వరంగల్ జిల్లాలో తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం చేస్తున్న వివిధ సేవా కార్యక్రమాలను ఇంకా విస్తృత పరచాలన్నారు. నిరుపేద పద్మశాలి విద్యార్థులకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని సూచించారు. తెలంగాణ పద్మశాలి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు కోడం రవిప్రకాష్ ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఈగ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆర్.బాలరాజు, తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం జిల్లా ఆర్గనైజషనల్ సెక్రటరీ కొండబత్తుల రాజమౌళి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి దేవులపల్లి సాయిరాజ్, జిల్లా ఉపాధ్యక్షులు బింగి సురేష్, జిల్లా కోశాధికారి ఆడెపు నాగరాజు, జిల్లా సంయుక్త కార్యదర్శి గుర్రపు రాజమౌళి, జిల్లా ఆర్గనైసింగ్ కార్యదర్శి సిరిమల్లె లింగమూర్తి, జిల్లా ప్రచార కార్యదర్శి కోడూరి రమేష్, కార్యవర్గ సభ్యులు బూర రజిత, మాచర్ల శివప్రసాద్, బాసాని రాజకుమార్, కుసుమ గురుప్రసాద్ తోపాటు వివిధ శాఖల పద్మశాలి ఉద్యోగులు పాల్గొన్నారు.






# అమ్మవారి ఆలయంలో.. నోముల జాతర

**పెద్ద సంఖ్యలో హాజరైన మహిళలు**

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** ఎంజీ రోడ్డులోని శ్రీ ఆర్యవైశ్య వాసవిమాత పరపతి సంఘం ఆధ్వర్యంలో మకర సంక్రాతి సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి లక్ష పసుపు కొమ్ములు, గాజులు, కుంకుమతో నోముకున్నారు. ఈ కార్యక్రమాన్ని శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయం అర్చకులు ఆరుట్ల రామాచార్యులు, కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ ఈ నోము నోముకున్నవారికి దీర్ఘ సుమంగళి, అష్ట ఐశ్వర్యాలు, ధన కనక వస్తు వాహనాలు వృద్ధి చెందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు, దేవాలయ మహిళ భక్త బృందం సభ్యులు యిరుకుల్ల రమేష్, బెజగం రజినీకాంత్, తోట నవీన్ కుమార్, ఎలాగందుల రమేష్, కొత్త వెంకటకృష్ణ, దివ్వెల శ్రీనివాస్, నీల రాజన్న, దివ్వెల నాగరాజు, పాలరాపు పనేష్, పసునూరి శ్రీనివాస్, యిరుకుల్ల రాజమణి, కొత్త మాదవి, పబ్బ నర్మధ, బెజగం వనిత, ఎలాగందుల పద్మ, దివ్వెల శ్రీదేవి, శ్రీవాణి, వనజ, లక్ష్మీకాంత, పద్మ తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com